క్లుప్తంగా

ప్రత్యేక పూజలు

పెనమలూరు: యనమలకుదురులోని పార్వతీ సమేత రామలింగేశ్వరస్వామి దేవస్థానంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 6.30 గంటలకు స్వామివారికి రుద్రాభిషేకం, 8 గంటలకు ఏకాదశ రుద్రాభిషేకం, 40 కిలోల మల్లెలతో విశేషంగా అలంకరించారు. అనంతరం స్వామివారిని భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

కంటెంట్ డెవలపర్ కోర్సులో ఉచిత శిక్షణ

గన్నవరం: స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలోని స్కిల్‌హబ్‌లో నిరుద్యోగ యువతకు మీడియా కంటెంట్ డెవలపర్ కోర్సులో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎస్.శ్రీనివాసరావు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. రెండు నెలల కోర్సులో ప్రవేశానికి 18 నుంచి 35 ఏళ్ల లోపు నిరుద్యోగ యువత దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆసక్తి కలిగిన వారు రిజిస్ట్రేషన్ కోసం 96666 15539, 94940 05725 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

ట్రైనింగ్ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోండి

నున్న(విజయవాడరూరల్): ఇంజినీరింగ్ విద్యార్థులు సాఫ్ట్‌వేర్ ట్రైనింగ్ సెంటర్‌ను వినియోగించుకోవాలని ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఈడీ డాక్టర్ రామకోటిరెడ్డి సూచించారు. నున్న వికాస్ ఇంజినీరింగ్ కాలేజీలో క్యాప్‌జెమిని సంస్థ రాష్ట్రంలో మొట్టమొదట ఏర్పాటు చేసిన ట్రైనింగ్ సెంటర్‌ను సోమవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఇంజినీరింగ్ విద్యార్థులకు ట్రైనింగ్ అవసరమన్నారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధి టంటం, వికాస్ కాలేజి వైస్ చైర్మన్ సత్యనారాయణరెడ్డి, ప్రిన్సిపాల్ రామ్మోహనరావు, ప్లేస్‌మెంటు అధికారి కిషోర్ బాబు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య

కంకిపాడు: ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య అందుతోందని జెడ్పీటీసీ సభ్యుడు బాకీ బాబు అన్నారు. మండలంలోని కందలంపాడులో సోమవారం ఎంపీపీ పాఠశాల పునః ప్రారంభ కార్యక్రమం పండుగ వాతావరణంలో జరిగింది. తరగతి గదులను జెడ్పీటీసీ బాకీ బాబు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉండటంతో గతంలో పాఠశాలను మూసివేశారన్నారు. తిరిగి స్కూల్‌ను ప్రారంభించడానికి చర్యలు తీసుకున్నారన్నారు. నాడు-నేడు ద్వారా పాఠశాలల అభివృద్ధికి, నాణ్యమైన విద్య అందించడానికి సీఎం జగన్ కృషి చేస్తున్నారన్నారు. పాఠశాలల్లో హాజరుశాతం పెంపొందించడానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఈఓ-2 కె.ఎ స్.వి.ప్రసాద్, సర్పంచ్ నాగరాజు, సీఆర్‌పీ ఉషాలత, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

సీసీఆర్‌సీ కార్డుతో కౌలు రైతులకు ప్రయోజనాలు

హనుమాన్‌జంక్షన్‌రూరల్: పంట సాగుదారు హక్కు పత్రం (సీసీఆర్‌సీ) తీసుకోవటం ద్వారా కౌలురైతులకు ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని ఏఓ జొన్నలగడ్డ భవాని తెలిపారు. బాపులపాడు మండలంలోని బాపులపాడు-3, బండారుగూడెం గ్రామాల్లో రైతుభరోసా కేంద్రాల్లో సీసీఆర్‌సీ కార్డుల జారీపై సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. మండల ఉద్యాన అధికారి హరిచంద్, వీఆర్వో శివయ్య, గ్రామ వ్యవసాయ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా జగనన్న పాలన



జెండా చెట్టు సెంటర్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే వంశీ

రామవరప్పాడు: రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి పరచేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సువర్ణపాలన అందిస్తున్నారని గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్ అన్నారు. విజయవాడ రూరల్ మండలం ఎనికేపాడులో సోమవారం పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం, శంకుస్థాపన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే వంశీ పాల్గొన్నారు. తొలుత గ్రామంలోని 24కే కల్యాణ మండపం వెనుక వాటర్ ట్యాంకు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం జెండా చెట్టు సెంటర్‌లో సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు. శివాలయం పల్లాల్లో నిర్మాణం పూర్తయిన సీసీ డ్రెయిన్లను, నూతన గ్రంథాలయాన్ని ప్రారంభించారు. ఎంపీయూపీ పాఠశాల వద్ద జరుగుతున్న నాడు- నేడు పనులను పరిశీలించి విద్యార్థులకు జగనన్న విద్యాకానుక కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీమోహన్ మాట్లాడుతూ గతంలో అభివృద్ధికి నోచుకోని గ్రామాలు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ప్రగతిపథంలో దూసుకుపోతున్నాయన్నారు. నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధికి కోట్ల రూపాయల నిధులను ప్రభుత్వం కేటాయిస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాలన్న ఉద్దేశంతో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

నియోజకవర్గంలో ప్రతి గడపకు వలంటీర్లు, గృహ సారథులు, సచివాలయ సిబ్బంది వెళ్లి ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరును పరిశీలించాలన్నారు. ఏమైనా కారణాలతో పథకాలు అందని వారు ఉంటే గుర్తించి వెంటనే వారికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గౌడ కార్పొరేషన్ చైర్మన్ మాదు శివరామకృష్ణ, గొల్లపూడి మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ కొమ్మా కోటేశ్వరరావు, ఎంపీపీ చెన్ను ప్రసన్నకుమారి, జెడ్పీటీసీ కాకర్లమూడి సువర్ణరాజు, గ్రామ సర్పంచ్ రాచమళ్ల పూర్ణచంద్రరావు, కోనేరు సుబ్బారావు, గన్నవరం మార్కెట్‌యార్డ్ చైర్మన్ అంజనీకుమారి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఆర్.వెంకటేశ్వరరావు, నిడమానూరు, రామవరప్పాడు సర్పంచ్‌లు శీలం రంగారావు, వరి శ్రీదేవి, ఎంపీటీసీ సభ్యులు రాచమళ్ల రత్నకుమారి, గంగుల శ్రీనివాస్, పలు గ్రామాల కన్వీనర్లు, నాయకులు పాల్గొన్నారు.

రూ.4.20 కోట్లతో అభివృద్ధి పనులు

ఎనికేపాడు గ్రామంలో సుమారు రూ 4.20 కోట్లతో పలు అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఎమ్మెల్యే వంశీమోహన్ తెలిపారు. పంచాయతీ నిధులు రూ 26.55 లక్షలు, మండల పరిషత్ నిధులు రూ 77లక్షలు, ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.82లక్షలు, నాడు- నేడు కింద రూ.1.35 కోట్లు, జలజీవన్ మిషన్ నిధులు రూ.98 లక్షలతో పలు అభివృద్ధి పనులు పూర్తయ్యాయని, మరికొన్ని అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు.

'సురక్ష'ను సమర్థంగా అమలుచేయాలి



ఆకునూరులో 'జగనన్న సురక్ష'ను పరిశీలిస్తున్న తహసీల్దార్ మస్తాన్, ఎంపీడీఓ విమాదేవి

ఉయ్యూరు: జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సమర్థంగా అమలుచేసి లక్ష్యాలు చేరుకోవాలని ఎంపీడీఓ విమాదేవి అన్నారు. మండలంలోని ఆకునూరులో జగనన్న సురక్ష కార్యక్రమం సర్వేను సోమవారం పరిశీలించారు. ఇంటింటికీ అధికారులు, ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు వెళ్లి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం సచివాలయంలో జగనన్న సురక్షపై మండలంలోని కార్యదర్శులకు సమావేశం నిర్వహించారు. ఎంపీడీఓ విమాదేవి, తహసీల్దార్ మస్తాన్ అవగాహన కల్పించారు. జగనన్న సురక్షలో సేవలు సత్వరమే అందించాలన్నారు.

పెనమలూరు: జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అన్ని శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది సమర్థంగా నిర్వహించాలని మండల ప్రత్యేకాధికారి ఎ.శ్రీనివాస్ అన్నారు. పెదపులిపాకలో సోమవారం జగనన్న సురక్షపై నిర్వహించిన అవగాహనలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సునీతాశర్మ, తహసీల్దార్ కట్టా వెంకటశివయ్య, సర్పంచి గుంటూరు శ్రీనివాసచౌదరి, ఈఓపీఆర్డీ కోరా శ్రీనివాసరావు, వీఆర్వో దేవప్రియుడు పాల్గొన్నారు.

కంకిపాడు: జగనన్న సురక్షతో సమస్యలు పరిష్కారమవుతాయని ఇన్‌చార్జి ఎంపీడీఓ ఉదయ్ భాస్కర్, తహసీల్దార్ ప్రసాద్ అన్నారు. మద్దూరు, వేల్పూరు గ్రామాల్లో అధికారుల బృందం పర్యటించింది. కార్యక్రమంలో సర్పంచ్‌లు చెన్నుబోయిన శివనాగేంద్రమ్మ, చిప్పల రామదాసు, ఎంపీటీసీ వడుగు శ్రీనివాసరావు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి వైఎస్సార్ బీమా

పెనమలూరు: గంగూరులో బాధిత కుటుంబ సభ్యులకు వైఎస్సార్ బీమా అందజేశారు. గ్రామస్తుడు అవనిగడ్డ సాంబశివరావు ఈ నెల 23న గుండెపోటుతో మరణించాడు. కుటుంబానికి తక్షణ మట్టి ఖర్చుల కింద వైఎస్సార్ బీమా నుంచి రూ.10 వేలను మృతుడి భార్య అవనిగడ్డ భాగ్యలక్ష్మికి పంచాయతీ వార్డు సభ్యుడు గని, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ డొక్కు దుర్గ అందజేశారు.

ఉయ్యూరు రోటరీ క్లబ్‌కు పది అవార్డులు



అవార్డులతో రోటరీ ప్రతినిధులు

ఉయ్యూరు: ఉయ్యూరు రోటరీ క్లబ్‌కు పది ఉత్తమ అవార్డులు లభించాయి. వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించినందుకు రోటరీ జిల్లా 3020 ఈ అవార్డులను అందించింది. ఈ నెల 25న విజయనగరంలో రోటరీ జిల్లా 3020 పరిధిలోని 80 క్లబ్‌లకు అవార్డులను ప్రకటించి అందించారు. ఉయ్యూరు క్లబ్‌కు ఉత్తమ అధ్యక్షుడుగా సీహెచ్ వెంకటేశ్వరరావు, ఉత్తమ క్లబ్ అవార్డుతో పాటుగా పల్స్‌పోలియో, కంటి పరీక్షలు, పర్యావరణ పరిరక్షణ, రక్తదాన శిబిరాలు, యూత్ సర్వీసెస్ తదితర విభాగాల్లో అవార్డులు దక్కాయి. వీటిని సోమవారం ఉయ్యూరు క్లబ్‌లో ప్రదర్శించారు. కేసీపీ యూనిట్ హెడ్, రోటరీ ప్రతినిధి వై.సీతారామదాసు, జీఎంలు వి.వి. పున్నారావు, సీకే వసంతరావు క్లబ్ సభ్యులను అభినందించారు.

మేథో సంపత్తి హక్కుల రక్షణపై అవగాహన అవసరం

రామవరప్పాడు: మేథో సంపత్తి హక్కుల రక్షణ ప్రాముఖ్యతపై విద్యార్థులు అవగాహనతో ఉండాలని హైకోర్టు అడ్వకేట్, ప్రముఖ పేటెంట్ అధికారి ఎం.సుధీర్ అన్నారు. విజయవాడ రూరల్ మండలం ఎనికేపాడు విజయ మహిళా ఫార్మసీ కళాశాలలో సోమవారం ఇంటర్నల్ క్వాలిటీ అసెస్మెంట్ సెల్, ఇన్నోవేషన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో 'మేథో సంపత్తి హక్కుల ప్రాముఖ్యత' అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె.పద్మలత, ఇంటర్నల్ క్వాలిటీ సెల్ కో ఆర్డినేటర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వరరావు, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

కృత్రిమ కొరత నివారణకు ఈ-స్టాంప్ విధానం



ఈ-స్టాంప్‌ను అందజేస్తున్న కుమార్‌గుప్తా

గన్నవరం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ-స్టాంప్ పేపర్ల విక్రయాలు సోమవారం నుంచి గన్నవరంలో ప్రారంభమయ్యాయి. స్థానిక గాంధీబొమ్మ సెంటర్‌లోని రోహిత్ కమ్యూనికేషన్ సెంటర్‌లో ఈ-స్టాంప్ విక్రయాలను ప్రారంభించారు. తొలి దరఖాస్తుదారుడికి ఈ-స్టాంప్‌ను సెంటర్ నిర్వాహకులు కూర్మాల సత్యశ్రీనివాసకుమార్‌గుప్తా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కెట్‌లో స్టాంప్‌ల కృత్రిమ కొరతను నివారించి, ప్రజలందరికీ అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ఈ విధానాన్ని ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. అగ్రిమెంట్లు, బ్యాంక్ లోన్ అగ్రిమెంట్లు, రిజిస్ట్రేషన్లకు సంబంధించి నాన్ జ్యుడీషియల్ స్టాంప్‌లను ఆన్‌లైన్ విధానంలో పారదర్శకంగా అందజేయనున్నట్లు తెలిపారు.

'ఉపాధి'ని వినియోగించుకోండి

గన్నవరం: ఉపాధి హామీ పథకాన్ని పేదలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ అనగాని రవి పిలుపునిచ్చారు. మండలంలోని అల్లాపురంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద వంద రోజుల పనిదినాలు పూర్తిచేసుకున్న సందర్భంగా సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఈ పథకం వల్ల వ్యవసాయ కూలీలకు వంద రోజుల ఉపాధితో పాటు రైతులకు మేలు జరిగే విధంగా పంట బోదెల పూడికతీత పనులు జరిగాయని చెప్పారు. సర్పంచ్ డొక్కు సాంబశివవెంకన్నబాబు, ఉప సర్పంచి ఆవుటపల్లి శివప్రసాద్, ఎంపీటీసీ సభ్యురాలు గంతోటి ప్రశాంతి, పంచాయతీ కార్యదర్శి ఏఎస్ఆర్. కోటేశ్వరరావు పాల్గొన్నారు.

జీవితాలను చిత్తు చేసే మత్తు పదార్థాలు



ర్యాలీలో పాల్గొన్న జడ్జిలు, న్యాయవాదులు

రామవరప్పాడు: మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, మత్తు బారిన పడి జీవితాలను చిత్తు చేసుకోవద్దని రామవరప్పాడు సర్పంచ్ వరి శ్రీదేవి అన్నారు. విజయవాడ రూరల్ మండలం రామవరప్పాడులో సోమవారం అంతర్జాతీయ మత్తు పదార్థాల వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకుని పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీదేవి మాట్లాడుతూ యువత, విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ తమ భవిష్యత్‌ను బంగారుమయం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో నవ జీవన్ బాల భవన్ జోన్ కోఆర్డినేటర్ సుకన్య, సచివాలయం సిబ్బంది, మహిళా పోలీసులు, వలంటీర్లు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

ఉయ్యూరు: డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎస్ఈబీ సీఐ ఎంఏ ఖదీర్ కోరారు. మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఉయ్యూరులో ఎస్ఈబీ ఆధ్వర్యాన సోమవారం ర్యాలీ నిర్వహించారు. శ్రీనివాస విద్యాసంస్థల్లో అవగాహన సదస్సు ఏర్పాటుచేసి మాదకద్రవ్యాల వినియోగంతో కలిగే అనర్థాలు, చట్టప్రకారం తీసుకునే చర్యలను సీఐ ఖదీర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. కార్యక్రమంలో ఎస్ఐ యుగంధర్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. ఏజీఅండ్ఎస్‌జీ సిద్ధార్థ కళాశాలలో పట్టణ ఎస్ఐ ఎన్.వీరప్రసాద్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రధాన సెంటరులో కళాశాల విద్యార్థులకు డ్రగ్స్‌పై అవగాహన కల్పించారు.

పెనమలూరు: మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని పెనమలూరు సీఐ ఎం.కిషోర్ బాబు అన్నారు. ప్రపంచ మాదకద్రవ్యాల దినోత్సవం సందర్భంగా సోమవారం విద్యార్థులతో కానూరులో ర్యాలీ నిర్వహించారు. యువత మాదకద్రవ్యాల జోలికి వెళ్లకుండా క్రమశిక్షణతో జీవించాలన్నారు. ర్యాలీలో పోలీసు సిబ్బంది, శరత్‌చంద్ర ఐఏఎస్ అకాడమీ విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంజినీరింగ్ విద్యార్థుల ఆధ్వర్యంలో..

కానూరు వీఆర్ సిద్ధార్థ ఇంజినీరింగ్ కాలేజీ ఎన్ఎస్ఎస్ యూనిట్ విద్యార్థులు మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కొల్లా నరేంద్ర, విద్యార్థులు పాల్గొన్నారు.

కంకిపాడు: మత్తుకు బానిసలు కావద్దని కంకిపాడు ఎస్ఐ కె.సుధాకర్, అదనపు ఎస్ఐ లక్ష్మి సూచించారు. యాంటీ డ్రగ్స్ డే సందర్భంగా మహిళా కళాశాల విద్యార్థులు, పోలీసులు సోమవారం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక పోలీసు సిబ్బంది, కళాశాల ప్రతినిధులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ ర్యాలీలు

గన్నవరం: మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా సోమవారం బార్ అసోసియేషన్, పోలీస్ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్థానిక కోర్టు ప్రాంగణం నుంచి ప్రారంభమైన ర్యాలీని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి సి.హెచ్. శ్రీనివాస్‌బాబు ప్రారంభించారు. స్పెషల్ మేజిస్ట్రేట్ రామచంద్రరావు, డీఎస్పీ జయసూర్య, సీఐ పి.కనకారావు, ఎస్ఐ శ్రీనివాస్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు తిరివీధి వెంకయ్య, కార్యదర్శి జాస్తి తాతారావు, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు. సచివాలయాల మహిళా సంరక్షణ కార్యదర్శుల ఆధ్వర్యంలో స్థానిక జెడ్పీ బాలురోన్నత పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు.

ఉంగుటూరు: డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఉంటూరు ఎస్ఐ జి.రాజు తెలిపారు. మండల కేంద్రమైన ఉంగుటూరులో ప్రధాన రహదారుల్లో డ్రగ్స్ వ్యతిరేక నినాదాలతో సోమవారం యాంటీ డ్రగ్స్ డే ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని సూచించారు. గంజాయి, డ్రగ్స్ అలవాటు చేసుకోవడంతో అనారోగ్యానికి గురవడంతోపాటు కుటుంబాలు ఆర్థికంగా విచ్ఛిన్నం అవుతాయన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం అనిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హనుమాన్‌జంక్షన్ రూరల్: విద్యార్థులు, యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని హనుమాన్ జంక్షన్ ఎస్ఐలు ఏడీఎల్ జనార్దన్, తిరుమలరావు అన్నారు. అంతర్జాతీయ డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని బాపులపాడు జెడ్పీ హైస్కూల్‌లో హనుమాన్‌జంక్షన్ పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం జంక్షన్ ప్రధాన రహదారుల్లో విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు.

కౌలు రైతు కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలి

గన్నవరంరూరల్: కౌలు రైతుల ప్రయోజనాలు ప్రభుత్వ లక్ష్యమని గోపవరపుగూడెం సర్పంచ్ నల్లూరు వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక సచివాలయం వద్ద సోమవారం గ్రామ రైతులకు సర్పంచ్ అధ్యక్షతన కౌలు రైతుల కార్డుల మంజూరుపై అవగాహన సదస్సు జరిగింది. వీఆర్వో సీహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ పంట భూములు కౌలుకు చేసుకునే రైతులు దరఖాస్తు చేయాలని సూచించారు. వీటిని పరిశీలించి వెంటనే కౌలు రైతు కార్డులు అందజేస్తామన్నారు. కొండపావులూరు వీఏఏ భవాని, గ్రామ రైతులు పాల్గొన్నారు.

ఆట్యా, పాట్యా జిల్లా జట్టుకు నలంద విద్యార్థులు



కంకిపాడు: ఆట్యా పాట్యా జిల్లా జట్టుకు ఈడుపుగల్లు నలంద విద్యార్థులు ఎంపికయ్యారు. పాఠశాల ప్రిన్సిపాల్ జె.పద్మావతి సోమవారం సత్తా చాటిన క్రీడాకారులను ప్రత్యేకంగా అభినందించారు. ఆమె మాట్లాడుతూ ఈ నెల 25వ తేదీన గన్నవరంలో ఆట్యా పాట్యా ఉమ్మడి కృష్ణాజిల్లా స్థాయి సబ్ జూనియర్స్ విభాగానికి పాఠశాల విద్యార్థులు టి.వినీత్, ఎల్.రాజేష్ ఎంపికయ్యారన్నారు. జూలై 1, 2 తేదీల్లో తూర్పుగోదావరి జిల్లా తునిలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారన్నారు. విద్యతోపాటు క్రీడల్లోనూ రాణించడానికి ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామని ప్రిన్సిపాల్ పద్మావతి వివరించారు.

చట్టాలపై అవగాహన ఉండాలి



సదస్సులో మాట్లాడుతున్న న్యాయమూర్తి రాజారామ్

పెనమలూరు: ప్రతి ఒక్కరికీ చట్టాలపై అవగాహన ఉండాలని విజయవాడ 4వ అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి పి.రాజారామ్ అన్నారు. పోరంకి శ్రీకృష్ణవేణి డిగ్రీ కాలేజీలో సోమవారం జాతీయ మాదకద్రవ్యాల నిరోధ దినోత్సవం సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. న్యాయమూర్తి రాజారామ్ మాట్లాడుతూ చట్టాలు తెలుసుకుంటే హక్కులు వినియోగించుకోవచ్చన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ. రాజేష్, న్యాయవాది కాశిపోగు శివయ్య, మండల న్యాయసేవాధికారి చిట్టూరి సుబ్బారావు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రకటన

మా క్లయింటు కృష్ణాజిల్లా, బాపులపాడు మండలం, వీరవల్లి గ్రామ కాపురస్థులు రాయి మాణిక్యం గారి కుమారుడు రాయి చిన వెంకటేశ్వరరావు యిచ్చిన సంజాయిషీ ప్రకారం యావన్మందికి తెలియజేయునది.

మా క్లయింటు, బాపులపాడు మండలం, వీరవల్లి గ్రామ కాపురస్థురాలు తిరుమలరెడ్డి లీల [illegible] సర్వే నెం. 528/2బి లో గల య. 0.60 సెంట్లు భూమిని [illegible] దస్తావేజు నెం. 3723/2019, [illegible] 22-06-2020 [illegible] 7 రోజుల తరువాత వచ్చు అభ్యంతరాలు మా క్లయింటుకు చెల్లవు. [illegible]

రాయి చినవెంకటేశ్వరరావు, వీరవల్లి. ✆ 9014211244

ఆరుమలరెడ్డి లీల ✆ 9490860994.

ఇట్లు: తిరివీధి వెంకయ్య, టి.వి. ప్రతాప్‌కుమార్, సిహెచ్. జనార్ధనరావు, న్యాయవాదులు, గన్నవరం. సెల్: 7386568299